జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com





# ముఖ్యమంత్రి పర్యటనకు.. సర్వం సిద్ధం

**✻ షెడ్యూల్ ఖరారు ✻ 16న ఉండవల్లిలో ఉదయం తొమ్మిది గంటలకు బయలుదేరుతారు ✻ 10.40కు తామరాపల్లి హెలీప్యాడ్‌కు ✻ 11 గంటలకు సభావేదిక వద్దకు ✻ మధ్యాహ్నం 1.20కు సత్యవరం కూడలి చెత్తసంపద కేంద్రానికి ✻ 2.10కి టీడీపీ శ్రేణులతో సమావేశం ✻ 3.55కు తిరుగు ప్రయాణం ✻ వేదిక, భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ, నరసన్నపేట ఎమ్మెల్యే ✻ బందోబస్తులో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ దిశానిర్దేశం**

**నరసన్నపేట/శ్రీకాకుళం, మే 14 (వార్త):** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 16న నరసన్నపేట పర్యటనకు సంబంధించి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఆరోజు ఉదయం 9 గంటలకు ఉండవల్లి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 10.40కు తామరాపల్లి సమీపంలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ 15 నిమిషాల పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయనకు స్వాగతం పలుకుతారు. 11 గంటలకు రోడ్డు మార్గంలో నరసన్నపేటలోని ఎస్‌వీఎల్ మిల్లు సమీపంలోని సభా వేదిక వద్దకు కాన్వాయ్‌లో వస్తారు. 1.45 గంటల పాటు అక్కడే ఉంటారు. అనంతరం మధ్యాహ్నం 12:45 నుంచి 1:15 వరకు విశ్రాంతి తీసుకుంటారు. 1:20 గంటలకు సత్యవరం కూడలి వద్ద చెత్త నుంచి సంపద తయారీ కేంద్రానికి చేరుకుని స్థానికులతో మాట్లాడతారు. 2:10 నుంచి 3:40 వరకు తామరాపల్లి హెలిప్యాడ్ వద్ద టీడీపీ శ్రేణులతో సమావేశమై.. 3:55 గంటలకు తిరుగు ప్రయాణమవుతారు. నరసన్నపేటలో ఎస్‌వీఎల్ మిల్లు సమీపంలోని సభా వేదిక నిర్మాణాన్ని గురువారం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో పాటు నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పరిశీలించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో చర్చించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్ద ప్రత్యేక యంత్రాలను చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నరసన్నపేట నియోజకవర్గంలో పర్యటన సందర్భంగా పర్యటన ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నట్లు నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి వెల్లడించారు. సీఎం పర్యటన నేపథ్యంలో, భద్రతా ఏర్పాట్లపై అధికార యంత్రాంగం 'అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్' నిర్వహించింది. గురువారం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌లు భద్రతా అధికారులతో కలిసి పర్యటన రూట్ మ్యాప్‌ను నిశితంగా పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 16వ తేదీన నరసన్నపేటలో పర్యటించనున్న నేపథ్యంలో, పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా చర్యలు, పోలీసు బందోబస్తు ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి బందోబస్తులో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందికి సమగ్రంగా బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి సెక్టార్‌కు తగినంత సంఖ్యలో సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. విధులకు నియమించబడిన అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన పాయింట్ల వద్ద నిర్ణీత సమయానికి హాజరై ముఖ్యమంత్రి పర్యటన పూర్తయ్యే వరకు పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. హెలిప్యాడ్ ప్రాంతంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టడంతో పాటు, ముఖ్యమంత్రి కాన్వాయ్ రాకపోకల సమయంలో సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా అవసరమైన చోట ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాలని సూచించారు. సభా ప్రాంగణానికి వచ్చే వీవీఐపీ, వీఐపీ వాహనాలను నిర్దేశించిన పార్కింగ్ స్థలాలకు మళ్లించేలా చర్యలు తీసుకోవాలని, ఇతర వాహనాలు కూడా



కేటాయించిన ప్రదేశాల్లో క్రమబద్ధంగా పార్కింగ్ చేయించేలా చూడాలని తెలిపారు. అవసరమైన చోట రోప్ పార్టీలు, రూఫ్ టాప్, స్పెషల్ పార్టీలు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పటిష్ట భద్రతా ఏర్పాట్లు ముఖ్యమంత్రి



పర్యటన భద్రత కోసం జిల్లా ఎస్పీ స్వీయ పర్యవేక్షణలో ముగ్గురు అదనపు ఎస్పీలు, ఎనిమిది మంది డీఎస్పీలు, ఇతర పోలీసు అధికారులతో కలిపి సుమారు 1,500 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. అదనంగా రోప్ పార్టీలు, స్పెషల్ పార్టీలు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్‌ను మోహరించి పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ పి. శ్రీనివాసరావు, డీఎస్పీలు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.




# రాత్రికి రాత్రే.. 5 కోట్ల గ్రావెల్.. దోచేశారు!



**✻ అధికార పార్టీ అండదండలతోనే గ్రావెల్ మాఫియా దందా ✻ మామూళ్ల మత్తులో కళ్లుమూసుకున్న అధికారులు ✻ జిరాయితీ భూమిలో అక్రమ తవ్వకాలు ✻ అడ్డుకున్న వ్యక్తిపై దాడికియత్నం ✻ కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు**

**పలాస, మే 14 (వార్త):** పలాస మండలం రామకృష్ణాపురం గ్రామంలో జిరాయితీ భూమిలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. 5 కోట్ల విలువైన గ్రావెల్‌ను రాత్రికి రాత్రే జేసీబీలతో తవ్వేసి దోచుకుపోయారు. దీన్ని అడ్డుకున్న కూన హేమాచలంపై దాడి చేసి గాయపరిచారు. ఈ ఉదంతంపై హేమాచలం పలాస పోలీసులకు సైతం ఫిర్యాదు చేశారు. ఈ ఘటన పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లో కలకలం రేపింది. చినంచల గ్రామానికి చెందిన కూన హేమాచలం ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలిలా ఉన్నాయి. రామకృష్ణాపురం గ్రామ పరిధిలోని సర్వే నెం.143/1లోని సుమారు 30 ఎకరాల జిరాయితీ భూమి దువ్వాడ శ్రీధర్ బాబాకు చెందినది. గత కొన్ని రోజులుగా ఈ భూమిలో ప్రతిరోజు అర్ధరాత్రి సమయంలో జేసీబీలు, లారీల సహాయంతో కోట్ల విలువైన గ్రావెల్‌ను అక్రమంగా తవ్వి తరలిస్తున్నారు. దీంతో భూయజమాని ఆదేశాల మేరకు హేమాచలం మంగళవారం రాత్రి 11:50 గంటల ప్రాంతంలో సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడికి వెళ్లే సమయంలో హైవేపై గ్రావెల్ లోడుతో అనేక లారీలు వెళ్లడం ఆయన గమనించారు. భూమి వద్దకు వెళ్లి చూడగా పలు జేసీబీలు, లోడింగ్ వాహనాలు, లారీల సహాయంతో భారీ స్థాయిలో గ్రావెల్‌ను అక్రమంగా తవ్వి తరలిస్తున్న దృశ్యం కనిపించింది. ఈ క్రమంలో హేమాచలం వీడియో తీసే ప్రయత్నం చేయగా, ఓ జేసీబీ డ్రైవర్ జేసీబీ ముందున్న బకెట్‌తో ఆయనపై వేగంగా దూసుకువచ్చి భయపెట్టి బెదిరించే ప్రయత్నం చేశాడు. తప్పించుకునే క్రమంలో ఆయన మోకాలికి గాయమైంది. దీంతో క్కడ ఉన్న డ్రైవర్లు, ఇతర వ్యక్తులు పారిపోయారు. సంఘటన జరిగిన వెంటనే హేమాచలం కాశీబుగ్గ పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. సంఘటనా స్థలంలో ఒక లారీని వదిలి పారిపోయారు. దానికి సంబంధించిన వీడియో సాక్ష్యాలను కూడా పోలీసులకు అందించారు. ఈ అక్రమ గ్రావెల్ తవ్వకాల్లో పలువురు లారీలు, జేసీబీలు ఓనర్‌లు పాల్గొన్నట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, అక్రమ తవ్వకంలో






పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, జిరాయితీ భూమిని పరిరక్షించాలని స్థల యజమాని దువ్వాడ శ్రీధర్ కోరుతున్నారు. ప్రతిరోజు ఇదే తరహాలో అక్రమ తవ్వకాలు జరుగుతుండటంతో కంకర కొండలతో పాటు జిరాయితీ భూములో మాయమవుతున్నాయి. అధికార పార్టీ అండదండలతోనే గ్రావెల్ మాఫియా దందా జోరుగా సాగుతోందన్న విమర్శలు ఉన్నాయి.

## లబ్ధిదారులు గృహ ప్రవేశం చేయకుండా..
# టీడీపీ అడ్డుకుంది

**✻ మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు**
**✻ హుద్‌హుద్ ఇళ్లలో లబ్ధిదారులచే గృహప్రవేశం చేయించిన ధర్మాన**



**శ్రీకాకుళం, మే 14 (వార్త):** శ్రీకాకుళం రూరల్ మండలం కుందువానిపేటలో వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు కేటాయించిన హుద్‌హుద్ ఇళ్లలో లబ్ధిదారులతో గురువారం మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, వైసీపీ నేతలతో కలిసి గృహప్రవేశం చేయించారు. అనంతరం జరిగిన సభలో ధర్మాన మాట్లాడారు. కుందువానిపేటలోనే 50 కుటుంబాలకు మత్స్యకార భరోసా ఇవ్వకుండా ఎగ్గొట్టారని, ఏమని అడిగితే తప్పించుకు తిరుగుతున్నారన్నారు. మా హయాంలో మత్స్యకారులకు కేటాయించిన ఇళ్లలోకి వారిని వెళ్లకుండా టీడీపీ నేతలు అడ్డుకున్నారన్నారు. ఈవిషయం తన దృష్టికి రావడంతో ఎవరైతే లబ్ధిదారులు ఉన్నారో వారితోనే గృహ ప్రవేశం చేయించామన్నారు. ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట అని.. ఎన్నికల ముందు అమలుకాని హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన వెంటనే మడమ తిప్పేశారని.. మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు విమర్శించారు. ఈ నెల 16న జిల్లాకు ముఖ్యమంత్రి వస్తున్నారని,. ఆయనేదో మోసుకొస్తున్నాడని జనాలు వెళ్లిపోగలరన్నారు. చెత్త నుంచి సంపద తీస్తానని వస్తున్నాడని, చెత్తనంతా కూడబెట్టి, అది దంచి సంపద తీస్తారట.. దానిలోనుంచే మత్స్యకార భరోసా ఇస్తారట.. అని వ్యంగ్యంగా మాట్లాడారు. ఒకరు చెత్తలో చేయి పెడితే.. ఇంకొకరు డ్రైనేజీలో చెయ్యి పెట్టేస్తున్నారని, ఇదంతా ఫొటో స్టంట్ కోసమేనన్నారు. టెక్కలి జిల్లా ఆసుపత్రికి మంత్రి వెళితే.. 40 మంది సిబ్బంది లేరనే వార్తలు చూశామన్నారు. ఆసుపత్రిలో నీరు లేక రోగులు ఇబ్బందులు పడుతుంటే వైసీపీ నేతలే నీటి సదుపాయం కల్పించారన్నారు. జొన్న రైతును మద్దతు ధర ఇవ్వకుండా నట్టేటా ముంచేశారన్నారు. సరైన సమయంలో రైతులకు ఎరువులు, విత్తనాలు ఇవ్వలేని దుస్థితిలో టీడీపీ ప్రభుత్వం ఉందన్నారు. గ్రామ పంచాయతీల్లో ఉన్న అకౌంట్లలో డబ్బులంతా ప్రభుత్వం వాడేసిందని, ఇప్పుడు అక్కడ పనులెలా జరుగుతాయని ప్రశ్నించారు. మత్స్యకారుల కోసం రూ.360 కోట్లతో బుడగట్లపాలెంలో ఫిషింగ్ హార్బర్‌కు అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పునాది వేస్తే, టీడీపీ వచ్చాక ఆ పనులను ఆపేసిందని, దీన్ని మత్స్యకారులు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు, అంబటి నిర్మల, చల్లా రవి, గొండు రఘురాం, ముంజేటి కృష్ణ, రమేష్, మార్పు పృధ్వీరాజ్, జెడ్పీటీసీ రుప్ప దివ్య, అంబటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ప్రతి విషయంపై అవగాహన పెంపొందించుకోవాలి



**మెళియాపుట్టి, మే 14(వార్త):** విద్యార్థులు పాఠశాలకు వెళ్లి చదువు నేర్చుకోవడంతో పాటు ప్రతి అంశంపై అవగాహన పెంపొందించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని మెళియాపుట్టి మహిళా పోలీస్ సనపల భారతి అన్నారు. మెళియాపుట్టి మండల కేంద్రంలో గల స్థానిక గ్రంథాలయ అధికారిని అనురాధ నేతృత్వంలో ఏప్రిల్ 28వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ వరకు జరగనున్న వేసవి శిక్షణ తరగతుల కార్యక్రమంలో గురువారం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో చదువుతోపాటు ఏది చేయాలి ఏది చేయకూడదు, ఏది మంచి ఏది చెడు, గుడ్ టచ్ బాడ్ టచ్, తదితర అనేక అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని అనురాధతోపాటు మహిళా పోలీస్ భారతి సహాయకురాలు హేమలత రిడర్స్ మన, ప్రియాంక విద్యార్థులు తదితరులున్నారు.

## ఏపీఆర్జేసీలో వర్షిణికి..
# రాష్ట్రస్థాయి ర్యాంక్



**మెళియాపుట్టి, మే 14(వార్త):** కృషి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని ఆ విద్యార్థిని. బుధవారం విడుదలైన ఏపీఆర్జేసీ పరీక్ష ఫలితాలలో మెలియాపుట్టి మండలం, వసుంధర గ్రామానికి చెందిన సలాన వర్షిణి 116 మార్కులతో రాష్ట్రస్థాయిలో 175వ ర్యాంకు సాధించింది. వర్షిణి కోసమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకొని పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 576 మార్కులు సాధించి అందరి ప్రశంసలు పొందారు.

### సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అవుతా :

ట్రిపుల్ ఐటీ ద్వారా సీటు సాధించి ఇంకా పట్టుదలతో చదివి భవిష్యత్ కాలంలో ఉన్నత చదువులు చదివి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావాలనేది తన లక్ష్యమని విద్యార్థిని వర్షిణి తెలిపారు. సాధారణ మధ్యతరగతి రైతు కుటుంబం నుంచి వచ్చిన వర్షిణి పట్టుదలతో చదివి ఈ విజయం సాధించడంపై సర్వత్రా అభినందనలు తెలిపారు. వర్షిణి ఒక లక్ష్యం తో ముందుకు సాగి ఉన్నత శిఖ రాలు అధిరోహించి పది మందికి ఆదర్శం కావాలని కుటుంబీకులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరూ శుభాకాంక్షలు తెలిపారు.

# ఉన్నత శిఖరాలు అధిరోహించండి





**మెళియాపుట్టి, మే 14(వార్త):** విద్యార్థులు నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళికంగా ముందుకు సాగి పదిమందికి ఆదర్శంగా నిలవాలని మండల విద్యాశాఖ అధికారులు దేవేంద్రరావు, పద్మనాభములు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సౌజన్యంతో మెళియాపుట్టి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి నేతృత్వంలో శ్రీకాకుళం టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రెటరీ (కార్యనిర్వాహణ కార్యదర్శి) అనపాన రాజశేఖర్ రెడ్డి 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 500 పైబడి మార్కులు సాధించిన పదిమంది విద్యార్థులకు(టాపర్స్) అభినందిస్తూ స్కూల్ ఫస్ట్ క్లాస్ విద్యార్థికి 3,000 రూపాయలు నగదు, సెకండ్ క్లాస్ విద్యార్థికి 2,000 రూపాయల నగదును, మిగతా ఎనిమిది మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 1000 రూపాయల చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని గురువారం నాడు పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు అందించారు. విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తూనే వారి తల్లిదండ్రులతో పాటు విద్యార్థులు అభినందిస్తూ దుశ్యాలు ఒకప్పుడు పూల బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభినందన సభలో విద్యార్థులను అభినందిస్తూనే ఎంఈఓ దేవేందర్ రావు, మల్లారెడ్డి పద్మనాభం, ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి, టిడిపి నాయకులు రాజశేఖర్ రెడ్డి తదితరులు అనేకంశాలపై మాట్లాడారు.

అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు అధికారులు ఉపాధ్యాయులకు సహపంక్తి భోజన కార్యక్రమాన్ని సైతం ఏర్పాటు చేశారు.


ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారులు దేవేందరరావు, మల్లారెడ్డి పద్మనాభం, హౌసింగ్ ఏఈ కింజరాపు గణేష్, పాఠశాల హెచ్ఎం డి వి ఎస్ ఆర్ వి మహాలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది, స్కూల్ కమిటీ చైర్మన్ బురగాన చిన్నబాబు, మాజీ ఎంపీపీ బైరిసింగి లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ ప్రతినిధులు రేఖాన వాసు, మాలతి శ్రీధర్, మెళియాపుట్టి టిడిపి యూనిట్ కన్వీనర్ దుక్క శంకర్ రెడ్డి, మండల ఐటీడీపీ కన్వీనర్ ఒట్టికుళ్ల చక్రి, స్థానిక టిడిపి నాయకులు, నక్కల సీతయ్య రెడ్డి, గాలి రామారావు, లంక బృందావన్, చిప్పాడా జ్ఞానేశ్వరరావు, కర్రి రాము, గాలి రామకృష్ణ, చుక్క కృష్ణారెడ్డి, ఆసరి మోహనరావు, బస్వ ధనుంజయరావు, గంప శ్యామ్, లక్కోజు మురళి, గాసి సూరి, నక్క ఆంజనేయులు, రమేష్, సుగ్గ రూప, నక్కల కిషోర్, కమ్మకట్ల మణి, యామర్పు లక్షణ, స్థానిక గ్రంథాలయ అధికారిని అనురాధ, సచివాలయ కార్యదర్శి శిష్టు కిషోర్ కుమార్, గ్రామ రెవెన్యూ కార్యదర్శి రాజు, వెల్ఫేర్ అసిస్టెంట్ మోహన్ కృష్ణ, సచివాలయ సిబ్బంది, స్థానిక యువత, విద్యార్థులు తదితరులున్నారు.


# నవోదయలో విజేతలు

- నవోదయ ఫలితాల్లో విజేత స్కూల్

### విద్యార్థుల ప్రతిభ







**మందస, మే 13(వార్త):** విజేత స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. నవోదయ పరీక్షల్లో విజేతలై, నవోదయ పాఠశాలలో విద్యనభ్యసించడానికి ఎంపికయ్యారు. మందస మండలంలోని హరిపురం శివార్లోని రట్టి రోడ్డు వద్ద గల విజేత స్కూల్ కు చెందిన ఇప్పిలి సురేంద్ర(93.75/100), లొట్ల అఖిల్(92.50/100), సీర అశ్వన్(90.00/100)లు నవోదయకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్, ప్రధానోపాధ్యాయుడు సార మాధవరావు మాట్లాడుతూ నవోదయ అంటే విజేత అని, విజయాల పరంపరం కొనసాగుతోందన్నారు. విడుదలైన జాతీయ స్థాయి నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి, నవోదయ పాఠశాలకు ఎంపికై, మరోసారి తమ విశ్వరూపాన్ని విజేత పాఠశాల విద్యా కుసుమాలు చూపించాయన్నారు. పాఠశాల విద్యార్థులు సాధించిన విజయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఉన్నత శిఖరాలు చేరుకోవాలని.. అభినందనలు తెలియజేశారు.

# విద్యుత్ వైర్లను సరి చేశారు

- జాతీయ వార్త

### కథనానికి స్పందన





**ఇచ్ఛాపురం, మే 14 (వార్త):** ఇచ్ఛాపురం పట్టణంలోని 23వ వార్డు బెల్లుపడ కాలనీ రెండవ లైన్ లో ప్రజలకు ప్రమాదకరంగా మారిన కొబ్బరి చెట్లను యజమాన్యం తొలగించింది. ఈ నెల 9 న ప్రమాద కరం గా మారిన విద్యుత్ స్తంభం పేరుతో జాతీయ వార్త కథనం ప్రచురించిన సంగతి తెలిసిందే. విద్యుత్ లైన్ మేన్ నారాయణరావు, సిబ్బంది సహాయంతో ముందుగా విద్యుత్ వైర్లను తొలగించి అనంతరం చెట్లను నరికి తొలగించారు. కొద్ది రోజులుగా చెట్ల నుంచి కొబ్బరికాయలు, మట్టలు రోడ్డుపై పడటంతో పాటు విద్యుత్ వైర్లపై పడుతూ మంటలు చెలరేగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. సమీపంలోని విద్యుత్ స్థంభం కూడా వంగిపోవడంతో కాలనీవాసుల్లో ప్రమాద భయం నెలకొంది. స్థానికుల ఫిర్యాదులపై స్పందించిన యజమాని ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. ప్రమాదాన్ని నివారించేందుకు సహకరించిన యజమాన్యానికి, విద్యుత్ శాఖ సిబ్బందికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ సైనికోద్యోగి కుటుంబానికి పరామర్శ



**ఇచ్ఛాపురం, మే 14(వార్త):** ఇటీవల ఎం.తోటూరు గ్రామానికి చెందిన మాజీ సైనికోద్యోగి గరికిపాటి చరణ్ మరణించారు. విషయం తెలుసుకొన్న స్థానిక వైస్సార్సీపీ నాయకులు వైకాపా నియోజకవర్గ ఇంచార్జ్ సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్, కాళ్ళ దేవరాజ్ వైస్సార్సీపీ కార్యకర్తలు ఆ కుటుంబాన్ని పరామర్శించారు.



# జిల్లుండలో పారిశుధ్య కార్మికులకు సన్మానం

**మందస, మే 13(వార్త):** జిల్లుండలో పారిశుధ్య కార్మికులకు సన్మానం చేశారు. మందస మండలంలోని జిల్లుండ గ్రామానికి చెందిన ఉద్యోగులు తమ ఉదారత చాటుకున్నారు. గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామ దేవత సంబరాలలో పారిశుధ్య కార్మికులుగా పని చేసిన పలువురుకు ఆ గ్రామానికి చెందిన ఉద్యోగులు ఘనంగా సన్మానించి, నిత్యావసరాల సామాగ్రి కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల శ్రమ అమూల్య మైనదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యోగులు కొల్లి భాస్కరరావు, బూరగాన రుషేశ్వర రావు, డొక్కరి సురేష్ కుమార్, కొల్లి జోగారావు, కొర్రాయి పాపారావు, కొర్రాయి జానకితో పాటు 46మంది గ్రామానికి చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



**పలాస, మే14 (వార్త):** వజ్రపుకొత్తూరు మండలం దేవునల్తాడ గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం ఈ నెల 12వ తేదీన స్టేజ్ ప్రోగ్రామ్ చూసేందుకు బంధువుల ఇంటికి వచ్చిన యువకుడు గ్రామంలోని బీసీ రోడ్డు పక్కన ఉన్న సీసీ రోడ్డుపై బుధవారం రాత్రి నిద్రపోయాడు. అదే సమయంలో అతివేగంగా దూసుకొచ్చిన కారు ఆయనను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు సారవకోట మండలం సవర బజ్జి గ్రామానికి చెందిన సింహాచలం (21)గా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## లారీని ఢీకొట్టిన బైక్..

### - హెల్మెట్‌తో తప్పిన ప్రాణాపాయం

**నరసన్నపేట, మే 14 (వార్త):** మడపాం సమీపంలోని దేవాది నేషనల్ హైవేపై గురువారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి బైక్ ఢీకొట్టడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న అన్నాచెల్లి గాయపడ్డారు. స్థానికుల వివరాల ప్రకారం.. వేగంగా వెళ్తున్న బైక్ అదుపుతప్పి లారీని వెనుక నుంచి ఢీకొట్టినట్లు సమాచారం. అయితే ఇద్దరూ హెల్మెట్‌లు ధరించి ఉండటంతో పెను ప్రమాదం తప్పినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాదాన్ని గమనించిన ఆటోలో వెళ్తున్న కొందరు వ్యక్తులు వెంటనే స్పందించి క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. బాధితుల వివరాలు ఇంకా తెలియరాలేదు. ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.



# మేరునగధీరుడు 'శివాజీ'

### - మహోన్నత వ్యక్తిత్వం 'గౌతు' సొంతం

**మందస మే 13(వార్త):** గౌతు శ్యామసుందర శివాజీ.. సర్దార్ గౌతు లచ్చన్న తనయుడు. రాజకీయాల్లో మేరునగధీరుడు. ఉన్నత వ్యక్తిత్వం ఆయన సొంతం. అధికార పక్షమైన, ప్రతిపక్షమైనా.. సమస్యలపై పోరాటమే శివాజీ సొంతం. అన్నయ్య అని పిలిచి, సమస్య చెబితే చాలు తక్షణమే స్పందిస్తారు. గౌతు కుటుంబ ఆణిముత్యంగా గుర్తింపు పొందిన శివాజీ చాలా సింపుల్‌గా ఉంటారు. రాష్ట్ర రాజకీయాల్లో గౌతు కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. సంచలనాలకు ఆ కుటుంబం నిలయం. దీంతోనే శివాజీ అంటే ప్రతీ ఒక్కరికీ అభిమానం, ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు చూపుతారు. పలాస వెళ్తున్న ఆయనకు అల్పాహారం అవసరం కావడంతో సామాన్యునిలా ఓ టిఫిన్ దుకాణంలో చేశారు.

పలాస నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, మాజీమంత్రి గౌతు శ్యామసుందరశివాజీ పలాస వెళు_న్న క్రమంలో సుమ్మాదేవి హైవే జంక్షన్ లో గురువారం ఉదయం టిఫిన్ షాప్ లో ఎటువంటి హంగు ఆర్భాటాలు లేకుండా సాధారణ వ్యక్తిలా అల్పాహారం తీసుకున్నారు. దీంతో షాపు యజమానితో పాటు చుట్టు చూపరులు కూడా శివాజీ సింపుల్సిటీ చూసి ఆశ్చర్యపోయారు. ఆయన మాటంటే నేటి యువతకు ఆదర్శమని, ఆయన ఊపిరిలోనే తెలుగుదేశం సిద్ధాంతాలున్నాయని చెప్పుకొన్నారు. దశాబ్దాల తరబడి ఆయన తండ్రి సర్ధార్ గౌతు లచ్చన్న నడిచిన బాటలోనే నడుస్తూ నాటి రామన్న నుంచి నేటి చంద్రన్న బాటలో పయనమే గౌతు కుటుంబం పంథా అని, పసుపు దళానికి దారి చూపడమే గౌతు కుటుంబం లక్ష్యమని వారంతా చెప్పుకున్నారు. తమకు నమ్మిన ప్రజల అభివృద్ధే ఆ కుటుంబ లక్ష్యమని, అదే గౌతు కుటుంబ మంత్రమని శివాజీతో ప్రయాణిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు బావన దుర్యోధన, బమ్మిడి కర్రయ్య, లబ్బ రుద్రయ్య చెప్పారు.



## నీట్ అవకతవకలు..

# వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనం

### -యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వెంకటాచలం

**పలాస, మే 14 (వార్త):** భారతదేశంలో అత్యంత తీవ్రమైన పోటీ పరీక్షల్లో ఒకటిగా ఉన్న నీట్ పరీక్ష రద్దు వ్యవస్థల వైపల్యానికి నిదర్శనమని యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎల్ వెంకటాచలం అన్నారు. గురువారం విలేకరులతో మాటాడుతూ దేశవ్యాప్తంగా 22 లక్షల పైగా విద్యార్థులు పాల్గొన్న పరీక్ష లో అవకతవకలు బయటపడడము చాలా కాలంగా పేరుకుపోతున్న వ్యవస్థాగత వైఫల్యమని చెప్పొచ్చనీ అన్నారు. పేపర్ భద్రతలో వైఫల్యం, లీకేజీలు. పరీక్షల రద్దు వంటివి విద్యార్థుల పాలిట శాపంగా మారిందని, తల్లి దండ్రులకు మనో వేదనికి గురిచేస్తుందని అన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు ఎక్కువ గంటల ప్రిపరేషన్, కోచింగ్ లకు ఆర్థిక భారం ఈ పరీక్షల రద్దు తో నీట్ అభ్యర్థులు ప్రతీ ఏటా మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. నిజాయితీగా చదివిన విద్యార్థులకు వ్యవస్థల మీద ప్రభుత్వాల మీద నమ్మకం సన్నగిల్లుతుందని, అదే పదే పదే కొనసాగితే ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అన్నారు. ఇలా ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడల్లా 'చట్టం తన పని తనే చేస్తుందని' డైలాగు చెప్పడం తప్ప పారదర్శక మైన మార్పులు కనిపించడం లేదన్నారు. దేశ భవిష్యత్ ను నిర్మించాల్సిన విద్యా వ్యవస్త విద్యార్థులు ఆశయాలుసాధించేలా ఉండాలే తప్ప వారి లక్ష్యాలకు తూట్లు పొడరాదని అన్నారు. ఇటువంటి చర్యలను తిప్పికొట్టకపోతే ఆ నష్టం సమాజానికి కూడా అన్నది, ప్రతీ ఒక్కరూ గమనించాలని, బాధ్యులపై ప్రభుత్వం కటిన చర్యలు తీసుకోవడంతో పాటు భవిష్యత్ లో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూసి విద్యార్థులుకు, ప్రజలకి వ్యవస్థల పట్ల నమ్మకం కలిగించాలని వెంకటాచలం కోరారు.



## ప్రభుత్వ స్థలాన్ని..

# ఆక్రమించేస్తున్నారు

### - తిమడాం ఎంపీటీసీ సభ్యుడు అసిరినాయుడు

**జలుమూరు, మే 14 (వార్త):** తిమడాం గ్రామంలో ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురవుతోందంటూ ఎంపీటీసీ సభ్యుడు అసిరి నాయుడు ఆరోపించారు. గ్రామంలోని 85/3 సర్వే నంబరుకు చెందిన ప్రభుత్వ భూమిని కొందరు స్థానిక నాయకులు హస్తగతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ పలుమార్లు మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన అధికారులు స్పందించకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు జిల్లా స్థాయి అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ఆక్రమణ యత్నాలను అడ్డుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భూమికి సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ శాఖ అధికారులు స్పందించాల్సి ఉంది.





## విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ..

# హోంవర్క్‌ల పరిశీలన

**జలుమూరు, మే 14 (వార్త):** జలుమూరు మండలం గొల్లపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇచ్చిన వేసవి హోంవర్క్‌లను హెచ్ఎం జి. మాధవి గురువారం పరిశీలించారు. విద్యార్థులు సెలవుల్లో కూడా చదువుపై ఆసక్తి కనబరచేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు చేరుకున్న హెచ్ఎం మాధవి నేరుగా విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారు పూర్తి చేసిన హోంవర్క్‌లను పరిశీలించారు. చదువులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు క్రమం తప్పకుండా అభ్యాసం కొనసాగించాలని సూచించారు. వేసవి సెలవుల్లో విద్య పట్ల శ్రద్ధ పెంపొందించే ఉద్దేశంతోనే హోంవర్క్‌లు అందజేసినట్లు తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై పర్యవేక్షణ కొనసాగించాలని కోరారు. అలాగే వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మధ్యాహ్న వేళల్లో బయట తిరగకుండా తగినంత నీరు తాగుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

## అనారోగ్యంతో మనస్తాపం..

# ఒకరి ఆత్మహత్యాయత్నం

**సారవకోట, మే 14 (వార్త):** సారవకోట మండలం కురిడింగి గ్రామానికి చెందిన ఎల్. భాస్కరరావు (57) అనారోగ్య సమస్యలతో మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. భాస్కరరావు కొంతకాలంగా ఊపిరితిత్తుల సంబంధిత సమస్యలతో బాధపడుతున్నాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో గొంతు కోసుకుని ఆత్మహత్యాయత్నం చేసినట్లు సమాచారం. రక్తపు మడుగులో ఉన్న అతనిని స్థానికులు గుర్తించి వెంటనే నరసన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళంలోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## డంపింగ్ యార్డ్‌లో బేలింగ్ యంత్రంపై ..

# మహిళా సంఘాలకు అవగాహన

**నరసన్నపేట, మే 14 (వార్త):** నరసన్నపేట డంపింగ్ యార్డ్‌లోని చెత్త సంపద కేంద్రంలో ఏర్పాటు చేసిన బేలింగ్ యంత్రం పనితీరుపై గురువారం మహిళా సంఘాల ప్రతినిధులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్ ప్రక్రియపై టెక్నీషియన్లు వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా యంత్ర టెక్నీషియన్లు మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి బేలింగ్ యంత్రం ద్వారా కుదించి రీసైక్లింగ్ కేంద్రాలకు పంపిస్తామని తెలిపారు. ఆ ప్లాస్టిక్‌ను తిరిగి ప్రాసెస్ చేసి నూతన వస్తువుల తయారీలో వినియోగించే విధానాన్ని వివరించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు వ్యర్థాలను సంపదగా మలిచే దిశగా ఈ యంత్రం ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు.

మహిళా సంఘాల ప్రతినిధులు కూడా వ్యర్థాల వర్గీకరణలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో తొలిసారిగా ఏర్పాటు చేస్తున్న ఈ బేలింగ్ యంత్రాన్ని శనివారం సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు.




## క్రీడలపై ఆసక్తి పెంపొందించేందుకే..

# సమ్మర్ కోచింగ్ క్యాంపులు



**నరసన్నపేట, మే 14 (వార్త):** విద్యార్థుల్లో క్రీడలపై మక్కువ పెంపొందించేందుకు సమ్మర్ కోచింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు డీఎస్డీవో మహేశ్ తెలిపారు.

గురువారం నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమ్మర్ కోచింగ్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని క్రీడల్లో ప్రతిభ కనబరచాలని సూచించారు. కోచింగ్ సమయంలో మాత్రమే కాకుండా మిగిలిన సమయాల్లో కూడా క్రీడలపై ఆసక్తి చూపించి సాధన కొనసాగించాలని వివరించారు.

క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని, విద్యార్థుల్లో క్రమశిక్షణ, జట్టు భావన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

ఈ సమ్మర్ కోచింగ్ క్యాంపులో వివిధ క్రీడలకు సంబంధించిన శిక్షణ అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పీఈటీలు పాల్గొన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఉపాధి పనుల నుంచి తిరుగు ప్రయాణంలో ప్రమాదం

### - ఒక కాలు విరిగిన కూలీ

**పోలాకి, మే 14(వార్త):** పోలాకి మండలంలోని రహిమన్‌పురం పంచాయతీ బార్జిపాడులో గురువారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఉపాధి హామీ కూలీ ఎర్రయ్య తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్రయ్య ఉపాధి హామీ పనులు ముగించుకుని సమీప చెరువులో స్నానం చేసి ఇంటికి తిరిగి వస్తుండగా అటుగా వేగంగా వచ్చిన బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎర్రయ్య ఎడమ కాలు విరిగిపోయినట్లు సమాచారం. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రుడిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియరాలేదు. ఈ ఘటనపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో వేగంగా వెళ్తున్న వాహనాలపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.



## స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనకు ప్రజలు సహకరించాలి



**పోలాకి, మే 14(వార్త):** పోలాకి మండలంలోని ప్రియాగ్రహారం పంచాయతీ మూలపేటలో ఉపాధి వేతన దారులకు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా సచివాలయ కార్యదర్శి కృష్ణారావు మాట్లాడుతూ గ్రామస్థులంతా పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. గ్రీన్ అంబాసిడర్ల ద్వారా గ్రామంలో ప్రతిరోజు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరిస్తామని, ప్రజలు అందుకు సహకరించాలని కోరారు. పంట కాలువల్లో చెత్తను వేయడం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకం కలగడంతో పాటు పర్యావరణ కాలుష్యం పెరుగుతుందని తెలిపారు. గ్రామ పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి వేతనదారులు, గ్రామస్థులు పాల్గొని పరిశుభ్రతపై అవగాహన పొందారు.

## రాజుల చెరువు అభివృద్ధిపై పేట ప్రజల్లో ఆశలు

**నరసన్నపేట, మే 14 (వార్త):** నరసన్నపేట పట్టణ నడిబొడ్డున ఉన్న రాజుల చెరువు అభివృద్ధిపై స్థానిక ప్రజల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ముఖ్యమంత్రి త్వరలో చెరువును పరిశీలించనున్నారన్న వార్త పట్టణ వాసుల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతోంది. ఏళ్లుగా ఆక్రమణలకు గురవుతూ వచ్చిన రాజుల చెరువు ప్రస్తుతం తన అసలు వైశాల్యాన్ని కోల్పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు విశాలంగా విస్తరించి ఉన్న చెరువు చుట్టూ అక్రమ నిర్మాణాలు పెరగడంతో ప్రస్తుతం ఐదు ఎకరాలు కూడా మిగల్లేదని చెబుతున్నారు. రూ. కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జాలకు గురైందని, దీనివల్ల చెరువు ఉనికి ప్రమాదంలో పడిందని ఆ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. చెరువును పూర్తిస్థాయిలో పరిరక్షించి అభివృద్ధి చేస్తే పట్టణానికి అందమైన పర్యాటక, వినోద కేంద్రంగా మారే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు చెరువుపై దృష్టి సారించడంతో ఆక్రమణలు తొలగించి అభివృద్ధి పనులు చేపడతారా అనే ఉత్కంఠ ప్రజల్లో నెలకొంది. చెరువును కాపాడి పూర్వ వైభవం తీసుకురావాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## వేసవి హోంవర్క్‌లను పరిశీలించిన ఉపాధ్యాయులు



**నరసన్నపేట, మే 14 (వార్త):** వేసవి సెలవుల్లో విద్యార్థులు చదువుపై దృష్టి సారించేలా విద్యాశాఖ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు హోంవర్క్‌ల పరిశీలన చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం నరసన్నపేట మండలం కొల్లవానిపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఇచ్చిన వేసవి హోంవర్క్‌లను ఉపాధ్యాయులు పరిశీలించి పలు సూచనలు అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయుడు అచ్యుత్ రావు ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థుల హోంవర్క్‌ను పరిశీలించి, సెలవు రోజుల్లో సమయాన్ని వృథా చేయకుండా ప్రతిరోజూ చదువుకోవాలని సూచించారు. అదనంగా మరికొంత హోంవర్క్ కూడా విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు మధ్యాహ్న వేళల్లో ఎండలో బయట తిరగకుండా ఇంటి వద్దనే ఉండి చదువుపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. పిల్లలు క్రమం తప్పకుండా హోంవర్క్ పూర్తి చేసేలా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని కోరారు. వేసవి సెలవుల సమయంలో కూడా విద్యార్థుల్లో అభ్యాసపు అలవాటు కొనసాగేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతోందని ఉపాధ్యాయులు తెలిపారు. తల్లిదండ్రులు కూడా సహకరిస్తున్నట్లు పేర్కొన్నారు.

## రాజుల చెరువును పరిశీలించిన జేసీ

**నరసన్నపేట, మే 14 (వార్త):** నరసన్నపేట పట్టణ నడిబొడ్డున ఉన్న రాజుల చెరువును జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ గురువారం పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో చేపడుతున్న ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఉదయం నరసన్నపేటకు చేరుకున్న జాయింట్ కలెక్టర్ రాజుల చెరువు పరిసరాలను పరిశీలిస్తూ సీఎం హెలికాప్టర్ ద్వారా చెరువును వీక్షించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. చెరువు విస్తీర్ణం, నీటి నిల్వలు, అభివృద్ధి పనుల వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హెలిప్యాడ్ ప్రాంతానికి వెళ్లి అక్కడ కొనసాగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. సీఎం పర్యటనకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని పనులను సమన్వయంతో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ పరిశీలనలో రెవెన్యూ, పోలీసు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.





## పలాస సబ్ ట్రెజరీ ఆఫీసర్‌కి వినతిపత్రం

**పలాస, మే 14 (వార్త):** వజ్రపుకొత్తూరు మండలాల్లో పనిచేస్తున్న వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బంది ఆర్థికపరమైన బిల్లు, న్యాయపరమైన అంశాలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలాస సబ్ ట్రెజరీ ఆఫీసర్ శ్రీధర్ మాట్లాడుతూ సాధ్యసాధ్యాలు పరిశీలించి ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలాస ఏపీఎన్జీవో అధ్యక్షులు బోనెల గోపాల్, సెక్రెటరీ బి.ఉపేందర్‌రావ్, ఇరిగేషన్ అధికారి పొట్నూరు శ్రీనివాసరావు, వెటర్నరీ లైవ్ స్టాక్ ఇన్స్పెక్టర్ కొర్ల కళ్యాణ్ చక్రవర్తి, ఆరోగ్య సిబ్బంది వై.పద్మావతి, రాణి ప్రభ, సరస్వతి, మేరీ బాయ్ మహాలక్ష్మి, రాజేశ్వరి పాల్గొన్నారు.

## అభివృద్ధి మా లక్ష్యం ..విమర్శలు వారి నైజం !

### - ఎమ్మెల్యే డాక్టర్ అశోక్



**సోంపేట, మే 14(వార్త):** ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ గ్రామాలు పట్టణాలను అభివృద్ధి పథంలో తీర్చిదిద్దడమే కూటమి లక్ష్యం అని ఇచ్చాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ పేర్కొన్నారు. అభివృద్ధి ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ప్రభుత్వంపై నిరంతరం పనికిమాలిన విమర్శలు చేయడమే వైసిపి నైజం అని ఆయన అన్నారు. ఈ మండలం మామిడిపల్లి గ్రామంలో గురువారం జరిగిన వివిధ ప్రారంభోత్సవాలు బహిరంగ సమావేశంలో ఎమ్మెల్యే అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా సుమారు 60 లక్షల రూపాయల నిధులతో ఐదు వీధులలో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే పార్టీ కార్యకర్తలు అభిమానులు గ్రామస్తుల కోలాహలం నడుమ ప్రారంభోత్సవాలు చేపట్టారు. అనంతరం గ్రామంలోని బహిరంగ సభలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరంతరం ప్రజా సంక్షేమం కోసం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం పట్టుదలగా కృషి చేస్తుందని అన్నారు. ఈ రెండేళ్ల కాలంలో గ్రామాల్లో కల్పించిన మౌలిక సదుపాయాలే అందుకు నిదర్శనమని అన్నారు. ఎన్నికలలో ఇక్కడ ప్రజల కోరిక మేరకు ఇచ్చిన వాగ్దానాలను ఇప్పటికే నెరవేర్చడం జరిగిందని అన్నారు. అడ్డగోలు విమర్శలు చేయడం అవకాశం వచ్చిన ఐదేళ్లలో అభివృద్ధిని విస్మరించడం వైకాపాకే చెల్లిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇచ్చాపురం ఇన్చార్జ్ దాసరి రాజు సీనియర్ టిడిపి నేత సూరాడ చంద్రమోహన్ మద్దు కుమార్ మద్దిల నాగేశ్వరరావు పాల్గొన్నారు.





## బెల్లుపట్టియా, జిల్లుండలో పర్యటించిన వెంకన్నచౌదరి

**మందస, మే 14(వార్త):** తెలుగుదేశం పార్టీ పలాస నియోజకవర్గం సమన్వయకర్త వై.వెంకన్నచౌదరి మందస మండలంలోని బెల్లుపటియా, జిల్లుండలలో పర్యటించారు. ఆయా గ్రామాల్లో గ్రామదేవత ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటికీ ఆయన వెళ్లగా.. ఆయా కుటుంబీకులు వెంకన్నచౌదరి సాదరంగా ఆహ్వానించారు. అమ్మవార్లను దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వెంటరాగా.. జిల్లుండ, బెల్లుపటియా గ్రామాల్లో పర్యటించి, అందర్నీ అనురాగ, ఆప్యాయలతో పలకరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బావన దుర్యోధనతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546